బాపు సత్యాగ్రహాలందే... మీరెవ్వరూ గాంధీ మహాత్ముడు గురించి అనుకోరు ఎందుకంటే ముందు పేజీలో బొమ్మలు బాపు ఉన్నారు కదా బాపుగారి కోపాలు అని ఈ కథనం మొదలెడతామను కొంటే .. ఓ పెద్దాయన కోప్పడ్డారు (ఫ్రెండే) నెగెటివ్ పాయింట్స్ రాయాలా! అని! బొమ్మలు బాపుగారికి బొమ్మా బొరుసా ఏంటి? రెండు వైపులా బొమ్మలే కదా ..అని నా భరోసా ఆయన మీద కోపగించుకొని పెన్ను పక్కన పడేసి దిగాలు పడకుండా ... "బాపు సత్యాగ్రహాలు" అని పేరు మార్చేసి మొదలెట్టేశాను.

# బాపు సత్యాగ్రహాలు

## తన మీద తనకే కోపం:

బాపుగారు పెరఫెక్షనిస్టు అన్నిట్లోనూ ఖచ్చితంగా తననుకొన్నది సాధించే దాకా కాంప్రమైజ్ అవరు. ఓ బొమ్మో, కార్టూన్నో వెయ్యాలంటే ఆయనకి మరొ హళ్ల సాయం అక్కర్లేదు. గనక .. (అంటే దానికో కెమెరామేన్, సెట్ డిజైనర్, పెరఫార్మర్స్, ప్రొడక్షన్ మేనేజర్లూ, అక్కర్లేదు). ఫెరఫెక్టుగా బొమ్మ కంపోజ్ చేసుకొని ఆర్టిస్టులని క్రియేట్ చేసి 'బొమ్మాడిస్తారు' బాగా కుదిరిందా అప్పటికి సరి .. లేదా ... తన మీద తనకే కోపం వచ్చి ఆ బొమ్మ మళ్లీ మళ్లీ వేస్తారు 'తన కోపమే తన మిత్రువు! అందుకనే బాపు గారి వ్యాల్యూటికీ నెంబర్ వన్ స్థానంలో ఉన్నారు అనుకో వచ్చు కదూ?

## ముక్కు మీద కోపం:

బాపుగారికి చిటుక్కున కోపం వస్తుందట! (ఇది అబద్ధం)

టెక్నీషియన్లూ ఆర్టిస్టులూ వణికి పోతార్ట! (ఇది అసత్యం)

స్నేహంగా వుంటూనే .. సెటైర్లేస్తార్ట!! (తప్పెవరిదో!)

జోకులేస్తున్నట్లే షాకులిస్తార్ట!! (దటీజ్ బాపు)

అందుకే ఆయన ముందు ... అతి వినయం మానేసి

అతిజాగ్రత్తగా వుండాలట!

(అర్థం చేసుకొన్నాక దొరికే పరమార్థం అది)

బాపుగారివన్నీ సత్యాగ్రహాలే అవునం

...

ఓసారి ఆయనకి ఇష్టమైన నటుడు ఉదయం 7 గంటలకి డబ్బింగ్‌కి వస్తానన్నాట్ట. బాపుగారు 6.45 కల్లా డబ్బింగ్ థియేటర్‌కి వెళ్లి ఎదురు చూస్తున్నారు. పాపం ఆ నటుడు బిజీ కదా ... ఆయన టైముని కరక్టుగా వినియోగించుకోవాలని ఈయనగారి ప్లాను!! 9 గంటల ప్రాంతంలో ఆ నటుడు వచ్చాడు.. బాపుగారి ఆగ్రహం ఎలా వుంది అంటే...

"అయ్యా! తమరు 'బిజీ నటులు ... నేను ఈ పని తప్ప మరో పని లేని వాణ్ని! తమరు 9 గంటలకి వస్తారంటే నేను కాసిన్ని బొమ్మలేసుకొని నా భుక్తి సంగతి కూడా చూసుకొనే వాణ్ని" అన్నారు.

ఆ నటుడేమో ఆయనకి వీరభక్తుడు .. ఇంకేముందీ? సదరు నటుడు అల్లాడిపోతూ, "నా గుండెలో ఆయన వున్నారు ఆ గుండెని ఈ మాటతో ఆయనే పొడిచారు" అని బావురుమన్నాడట. ఆ విషయాన్నే బాపూగార చెవిన వేస్తూ, "అతను మీకు వీర భక్తుడు కదా?" అని ఎవరో సర్ది చెప్పపోతే నేను "టైము భక్తుణ్ని" అని బాపు బుసకొట్టారు

ఇంకోసారి ఓ శిష్యుడు (నాబోటి వాడె) మధ్యాహ్నం 2 గంటలకి వస్తానని ఫోన్లో చెప్పి.. 5 గంటల వరకూ వెళ్లలేకపోయాడు 5 గంటలకి వెళ్ళాక .. "ఇదాకణ్నుంచి టెన్షన్ నీకేదైనా ప్రయాణంలో... ప్రమాదం జరిగిందేమోనని! ఏమైపోయావోనని ..."అంటూ బాపూ బుస.

ఇంకా ఆ శిష్యుడు ఆయనకి టై వి ం స్తాడా? ఇస్తే ఇచ్చిన టైముని దాట బెడతాడా??

బాపుది సత్యాగ్రహమే అని గ్రహించి 'గురుజాడలో'' నడుస్తాడు...

ఎన్నో షూటింగ్స్‌లో ఆర్టిస్టులందరూ బాపుగారి కన్నా ముందు ఉండాలన్న డిసిప్లిన్ నేర్చుకోడానికి బాపుగారి కోపం (బుసలు) కారణం కదూ!?

హైదారాబాద్‌లోనో మరో చోటో షూటింగ్‌లో వుండి రోజుకో, రెండ్రోజులకో ఇంట్లో వుండి ఏ గంటా వేస్టు చేయకుండా వచ్చిన ఉత్తరాల్లో అర్జెంట్ మెయిల్‌ని ఫాలో అవుతూ బొమ్మలు గీసి .. స్పీడు పోస్టులో పంపి బొమ్మ నచ్చకపోతే వెనక్కి పంపండి! లేకపోతే ఫలాన పేర్న డి.డి. పంపండి అనే బుస బాపుగారిది!!

ఉచితంగా బొమ్మలు అందించటం దేనికండీ అని బాపుగారి సన్నిహితులు కీ ఇవ్వడంతో, "ఈ బుసలు కష్టపడి నేర్చుకొన్నారు ఆయన టైమ్ చాలా వాల్యూబుల్" టైమ్‌సెన్స్ మాటొచ్చింది కదాని ఈ మాట చెప్పేశాను. మన్లోమనమాట .. సీక్రెట్! ఆయన స్నేహితుల కోసం గంటలుగంటలు శ్రమర్షియలగా అంట కమర్షియలగా కాకుండా ప్రేమర్షియల్‌గా వినియోగించిన సందర్భాలున్నాయి. ఇందుకు సాక్షులు ఎస్.సి.ఎల్. రాజుగారు బి.వి.ఎస్.రామారావు, నేను .. ఇంకా .. బోల్డుమంది ..)

★ ★ ★

## ఈస్తటిక్ సెన్సాగ్రహం:

బాపుగారికున్న ఈస్తటిక్ సెన్స్ ఇంకెవ్వర్లోనూ కనపడట్లేదంటే అందుక్కారణం కూడా .. ఈయన కోపమే. అవును.. పబ్లిషర్ జోలికి ముందు వెళ్దాం... బాపుగారి బెస్ట్ ఫ్రెండ్ నవోదయ రామమోహన్‌రావుగారు ఓ సారి .. ఓ పుస్తకం వేశారు.. దాంట్లో ఈయన వేసిన బొమ్మలు స్టాంపు సైజులో (?) అచ్చొత్తారట. బాపుగారు సత్యమైన ఆగ్రహం ప్రకటించారు. ఆ తర్వాత ఎడిషన్లో ఆయన నాలిక్కొరుక్కుని, తప్పు సవరించుకొన్నారు.



ఆయనకి ఎన్నో వీక్నెస్సులు అందుట్లో మొదటిది.

## టైమ్ సెన్సాగ్రహం: